క్లుప్తంగా

రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపిక

మాగనూర్: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఈ నెల 20న జరిగిన జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలలో రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ రాకేష్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రావణి, దర్శన్‌ను ట్రైనీ కలెక్టర్ గరిమా నరులా సన్మానించారు. ఈ నెలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులను హెచ్‌ఎం మురళీధర్‌రెడ్డి, బి. గోపాలం అభినందించారు.

మహాసభలను విజయవంతం చేయాలి



కోస్గి రూరల్: తెలంగాణ ప్రగతిశీల పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టే జిల్లా మూడవ మహాసభలను విజయవంతం చేయాలని పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నర్సింహులు అన్నారు. శనివారం పట్టణంలోని శివాజీచౌరస్తాలో జిల్లా మూడవ మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ రేపు పట్టణంలోని మార్కెట్‌యార్డులో జిల్లా మూడవ మహాసభను నిర్వహించనున్నామన్నారు. అంతకుముందు ర్యాలీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి సీపీఎంఎల్ మాస్‌లైన్ సబ్‌డివిజన్ కార్యదర్శి కొండ నర్సింహులు హాజరుకానున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు రాములు, చెన్నయ్య, జంగప్ప, ఇబ్రహీం పాల్గొన్నారు.

పాఠశాలకు టైమర్ బెల్ వితరణ



మరికల్: మండలంలోని పెద్దచింతకుంట ఉన్నత పాఠశాలకు అదేగ్రామానికి చెందిన దేవేందర్‌గౌడ్ టైమర్ బెల్ వితరణ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పారేవుల పాఠశాలకు డ్రమ్స్..

మక్తల్: మండలంలోని పారేవులలో శనివారం ప్రాథమిక పాఠశాలకు గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు కలిసి డ్రమ్స్ వితరణ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం హన్మంతు, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీపాద, రవీందర్‌రెడ్డి, మణివర్ధన్, వెంకటప్ప, అంజి పాల్గొన్నారు.

పెద్దపొర్ల స్కూల్‌కు ప్రింటర్..

ఊట్కూరు: మండలంలోని పెద్దపొర్ల పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు శనివారం పాఠశాలకు ప్రింటర్‌ను అందజేశారు. తల్లిదండ్రుల సమావేశం అనంతరం రూ. 23వేల విలువగల ప్రింటర్‌ను విద్యార్థుల ఉపయోగార్థం పాఠశాలకు అందించారు. హెచ్‌ఎం నర్సింగప్ప, చైర్మన్ అనురాధ, శివమణి, ఉపాధ్యాయులు కృష్ణ, రాజశ్రీ,, షభాన, అశోక్ పాల్గొన్నారు.

'మా పిల్లలకు చదువులు చెప్పించండి'

నారాయణపేట ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల ఎదుట ప్రధాన రహదారిపై బైఠాయించి విద్యార్థుల తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేశారు. వీరికి మద్దతుగా పీడీఎస్‌యూ, ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థి సంఘాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెతో విద్యార్థులకు బోధన చేసే వారు కరువయ్యారని అన్నారు. పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదలైన ఈ సమయంలో ఉపాధ్యాయులు సమ్మెలో పాల్గొనడంతో విద్యార్థులకు సకాలంలో సిలబస్ పూర్తికాకుండా తీవ్రంగా నష్టపోతున్నారని వాపోయారు. కార్యక్రమంలో నాయకులు సాయికుమార్, గౌస్, వెంకటేష్, నరహరి పాల్గొన్నారు.

అమిత్‌షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి

ఆత్మకూర్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై పార్లమెంట్ సాక్షిగా అనుచిత వ్యాఖ్యలు చేసి కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని అంబేడ్కర్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని కత్తేపల్లిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అమిత్‌షా మీద చర్యలు తీసుకోవాలని, భవిష్యత్‌లో ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కుర్మన్న, నాయకులు శాంతన్న, నవీన్, రమేష్, సురేందర్, భార్గవ్, శ్రీను, భరత్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

అమరచింత: అంబేడ్కర్‌ను అవమానించేలా మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ సీపీఎం అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని బస్టాండ్ రహదారిపై అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈమేరకు ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం అంటే బీజేపీకి ఎప్పుడు మింగుడు పడటం లేదన్నారు.



మాగనూర్‌లో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



కోస్గిలో..

ఉన్నత చదువుల్లో రాణించాలి

సాక్షి, నెట్‌వర్క్: గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని శనివారం జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గణితశాస్త్రంపై క్విజ్ పోటీలు నిర్వహించి, ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందించారు.

● నారాయణపేట మండలంలోని కోటకొండ ప్రాథమిక పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ ఆకారంలో విద్యార్థులు కూర్చొగా, ఉపా ధ్యా యులు గణిత దినోత్సవ విశిష్టతను తెలియజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నసిరుద్దీన్ ఖాద్రి, టీచర్లు చంద్రకాంత్, పవన్, ఉషశ్రీ, దివ్య రాణి, రవీందర్, పావని తదితరులు పాల్గొన్నారు.

● ఊట్కూరు మండలంలోని ఎడివెల్లి పాఠశాలలో గణిత చతుర్విధ ప్రక్రియలు గుణకారం తదితర గుర్తుల ఆకారంలో విద్యార్థులు కూర్చొని ప్రదర్శించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం కల్పన గణిత దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత, సోహెల్, స్వపూర్ రాజ్, రవళిక, పీఈటీ నరేష్ పాల్గొన్నారు.

● కొత్తపల్లి మండలంలోని నిడ్జింత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులను గ్రూపులుగా విభజించి గణితంపై క్విజ్ పోటీలను నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజయ్, శ్రీనివాస్, దేవేంద్రప్ప, వెంకట్‌రాములు, నాగేష్, వరలక్ష్మి పాల్గొన్నారు.

● మాగనూర్ మండల కేంద్రంలోని వడ్వాట్ ప్రభుత్వ పాఠశాలలో జీహెచ్‌ఎం గురురాజారావు రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ.. గణితంలో పట్టు ఉన్న విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ తిరుపతమ్మ, పురుషోత్తంబాబు, శ్రీనివాసులు, అమ్మన్న, రాంగోపాల్, శ్రీనివాస్‌రావు, రవీందర్‌రెడ్డి, మోహన్‌రావు, రాజేశ్వరి పాల్గొన్నారు.

గణితంపై అవగాహన ఉండాలి..

కోస్గి రూరల్: విద్యార్థులు గణితంపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని హెచ్‌ఎం శేఖరయ్య అన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు శ్రీదేవి, ఉపేంద్ర, మాదవరెడ్డి, సంతోష్, సిద్ధిరాములు పాల్గొన్నారు.



కోటకొండలో రామానుజన్ సంఖ్య ఆకారంలో కూర్చున్న విద్యార్థులు



ఊట్కూర్ మండలం ఎడివెల్లి పాఠశాలలో..

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య



ధన్వాడలో మాట్లాడుతున్న హెచ్‌ఎం నర్సింహాచారి



మాగనూర్‌లో..

ధన్వాడ: ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యఅందుతుందని హెచ్‌ఎం నర్సింహాచారి అన్నారు. శనివారం బాలుర ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు పదో తరగతి పరీక్షలు దగ్గర్లో వస్తున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు వారికి ఇతర పనులు చెప్పకుండా పాఠశాల నుంచి ఇంటికి రాగానే వారు చదువుకునేలా చూడాలని కోరారు. అలాగే పాఠశాలలో తాగునీటి సమస్య తీర్చేందుకు దాతలు ముందుకు రావాలని హెచ్‌ఎం కోరగా పేరపళ్ల గ్రామానికి చెందిన వెంకట్రాములు ముందుకొచ్చి నీటి సమస్య తీర్చేందుకుగాను రూ.75వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వారిని శాలువాతో సన్మానించారు.



అప్పిరెడ్డిపల్లిలో

అప్పిరెడ్డిపల్లిలో ఆహారోత్సవం

మద్దూరు: మండలంలోని అప్పిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం మన బడిలో తెలంగాణ ఆహారోత్సవం నిర్వహించారు. ఈ మేరకు.. పాఠశాలలో వివిధ రకాల పౌష్టికాహార వంటకాలను విద్యార్థులకు తినిపించారు. ఈ మేరకు.. ఇంటి ఆహారం ముద్దు- బయటి ఆహారం వద్దు అనే హెచ్‌ఎం శైలజ తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కన్కమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

మాగనూర్: తల్లిదండ్రులు వారి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోని వారిని ఇంటి వద్ద చదివించాలని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో వారు తెలిపారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం తిమ్మన్న మాట్లాడుతూ.. వివిధ రకాల పోషక విలువలతో కూడిన వంటకాలు తయారు చేసే విధానంపై విద్యార్థుల తల్లిదండ్రులకు సూచనలు చేశారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

యాదవులకు సముచిత స్థానం కల్పించాలి

ధన్వాడ: రాష్ట్ర రాజకీయాల్లో యాదవులకు సముచిత స్థానం కల్పించాలని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘువీర్‌యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని యాదవ సంఘం నూతన కమిటీలకు ఎన్నికలను నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా పంది రఘుయాదవ్, ప్రధాన కార్యదర్శిగా ఆంజనేయులు, ఉపాధ్యక్షుడిగా వెంకటయ్య, తిర్మలప్ప, కార్యదర్శులు శ్రీనివాస్, కురుమూర్తి, సహాయ కార్యదర్శులు రాంచంద్రయ్య, వెంకట్రాములు, రాంగోపాల్, కార్యవర్గ సభ్యులుగా మహేష్, వెంకటయ్య, కృష్ణయ్య, రాఘవేందర్, శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అలాగే యువజన సంఘం మండల కమిటీని ఏర్పాటు చేశారు. యువజన సంఘం మండల అధ్యక్షుడిగా కురుమూర్తియాదవ్, ప్రధాన కార్యదర్శి శివకుమార్, ఉపాధ్యక్షుడిగా బాల్‌రాజు, నవీన్‌కుమార్, శేఖర్ ఎన్నికయ్యారు.

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే



కృష్ణాలో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ జానయ్య



కర్నిలో..

మక్తల్: మండలంలోని ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతుంది. మండల కేంద్రంలో కొనసాగుతున్న సర్వేలో అధికారులు పాల్గొని నమోదును పరిశీలించారు. సర్వే అధికారులతో వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుదారులు సర్వేలో తమ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఎల్‌ఎం రాజు, కార్యదర్శులు మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా: మండంలలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీఓ జానయ్య సూచించారు. శనివారం మండల కేంద్రంలో కొనసాగుతున్న సర్వేను ఆయన పరిశీలించి పలు సూచనలు అందించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులో సర్వే పూర్తి వాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లివారి వివరాలను నమోదు చేయాలని సూచించారు.

భక్తిశ్రద్ధలతో పడి పూజ



మద్దూరు: మండలంలోని అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో భక్తులు అయ్యప్ప స్వామి మహా పడిపూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయాన్నే స్వామివారి కలశపూజ కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి విగ్రహాన్ని రథంలో ఉంచి ఆలయం నుంచి గ్రామ పురవీధుల గుండా శోభయాత్ర నిర్వహించారు. ఆయా గ్రామాలకు చెందిన అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి అభిషేకం

ఊట్కూరు: మండల శివారులోని దంతన్‌పల్లి ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం భక్తులు సింధూర అభిషేకం చేశారు. ప్రత్యేక పూజల అనంతరం స్వామివారి మూల విరాట్‌కు సింధూరంచే అభిషేకం చేపట్టారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో గొల్ల శ్రీనివాస్, విశాల్, దివాకర్, తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు శారద మాత జయంతి

దామరగిద్ద: శారదమాత జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని మద్దెల్‌బీడ్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు స్థానిక రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ మేరకు.. సేవాసమితి సభ్యులు నర్సింహులు, వెంకట్రాములు మాట్లాడుతూ.. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నగర సంకీర్తన, శుప్రభాత సేవా, సాయంత్రం ప్రత్యేక భజనలు చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శంకర్, ఉపాధ్యాయులు శశిధర్, సభ్యులు నర్సింహులు, కృష్ణ, వెంకట్రాములు, మోహన్, గోపాల్, బుగ్గప్ప, చరణ్ పాల్గొన్నారు.

కేరళ ప్రజల హక్కులకు అండగా నిలబడదాం

నారాయణ పేట టౌన్: ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కేరళ ప్రభుత్వం అనుసరిస్తున్న వామపక్ష ప్రత్యామ్నాయ విధానాలకు అండగా నిలవాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో శనివారం రైతు సంఘం ఆధ్వర్యంలో కేరళ సంఘీభావ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేరళ ప్రభుత్వంపై కక్ష్య సాధింపులకు కేంద్ర ప్రభుత్వం పాల్పడుతుందని విమర్శించారు. కార్యక్రమంలో గోపాల్, సీఐటీయూ బాల్‌రాం, అంజిలయ్య గౌడ్, అశోక్, జోషి, లాలప్ప పాల్గొన్నారు.

రాజకీయ కుట్రతోనే కేటీఆర్‌పై కేసు

దామరగిద్ద: కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష్యసాధింపులో భాగంగానే అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ మాజీ మంత్రి కేటీఆర్‌పై అవినీతి ఆరోపణల పేరుతో కేసునమోదు చేయించదని బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు సుభాష్, వన్నడ చంద్రకాంత్, వెంకట్‌రెడ్డి ఒక ప్రకటనలో ఖండించారు.

యోగా సాధనతో మానసిక ప్రశాంతత



పేటలో యోగా చేస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది

నారాయణపేట: యోగా సాధనతో మానసిక ప్రశాంతత పొందవచ్చునని ఆర్‌ఎస్ శివశంకర్ అన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో ఆర్మడు రిజర్వ్ పోలీసులకు ధ్యానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌ఎస్‌ఐ మాట్లాడుతూ... అధికారులు, సిబ్బంది నిత్యం ధ్యానం, యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టు సాధించవచ్చు అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసులు, పతాంజలి యోగ సమితి సభ్యులు పాల్గొన్నారు.

నిత్యం ధ్యానం చేయాలి

మరికల్: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా శనివారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. విద్యార్థులచే ధ్యానం చేయించారు. అనంతరం జీహెచ్‌ఎం నాగరత్నమ్మ మాట్లాడుతూ ధ్యానంతో ఏకాగ్రత పెరుగుతుందని, నిత్యం విద్యార్థులు ధ్యానం చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● కృష్ణా మండలంలోని కున్సీ, ముడుమాల్ ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయులు ధ్యానంపై అవగాహన కల్గించడంతోపాటు వాటివల్ల ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శివరాజ్, శేఖర్, భారతి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధ్యానంతో ఏకాగ్రత పెరుగుతుంది

మద్దూరు: మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే ధ్యాన దినోత్సవాన్ని జరుపుకున్నారు. హెచ్‌ఎం సవిత మాట్లాడుతూ ధ్యానంతో మానకసిక ప్రశాంతంగా ఉంటుందని, ప్రతి రోజు విద్యార్థులు ధ్యానం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూర్యప్రకాష్, యశ్వంత్, నాగేందర్, శారద పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

నారాయణపేట రూరల్: జిల్లా కేంద్రంలోని ప్రభు త్వ మార్కెట్ లేన్ పాఠశాలలో విద్యార్థులకు శనివారం ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, ట్రాఫిక్ చట్టాలు, బాల్య వివాహాలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని అన్నారు. కాలేజీల్లో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్‌కు పాల్పడితే షీ టీం సెల్ నంబర్ 8712670 398కు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాల ని గంజాయి, డ్రగ్స్‌కి బానిసలై తమ లక్ష్యాలను పా డుచేసుకోవద్దన్నారు. కార్యక్రమంలో షీ టీం పోలీసులు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



షీ టీం నంబర్‌ను చూయిస్తున్న పోలీసులు

ఆకట్టుకున్న విద్యార్థుల ఫుడ్ ఫెస్టివల్



ఫుడ్ ఫెస్టివల్‌లో విద్యార్థుల స్టాల్స్ ప్రదర్శన

కోస్గి: పట్టణంలోని ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఏర్పాటుచేసిన ఫుడ్ ఫెస్టివల్ వేడుక ఎంతగానో ఆకట్టుకుంది. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలో విద్యార్థులు వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రదర్శిస్తూ స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ ఫుడ్ ఫెస్టివల్‌లో భాగంగా విద్యార్థులు పౌష్టికాహారం అవశ్యకతను వివరిస్తూ తాము తయారు చేసిన పదార్థాల వినియోగంతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించి ఆకట్టుకున్నారు. ఈ వేడుకను మైనార్టీ సంఘం ప్రతినిధులు మౌలానా, కౌన్సిలర్ ఇద్రీస్ ప్రారంభించి స్టాల్స్‌ను సందర్శించారు. కార్యక్రమంలో పాఠశాలల హెచ్‌ఎంలు అఖిల, కుతుబుద్దీన్, అమ్మ ఆదర్శ కమిటీల చైర్మన్లు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణలో మలుపు లేకుండా చూడాలి



డీఈ రాములుకు మలుపు చూపిస్తున్న నాయకులు

మద్దూరు: మద్దూరు నుంచి లింగల్‌చేడ్ పెద్దవాగు బ్రిడ్జి వరకు నిర్మాణం చేపడుతున్న రోడ్డు విస్తరణ, బీటీ రోడ్డు పనుల్లో మలుపులు, ఎత్తుపల్లాలను సరి చేయాలని పీఏసీఎస్ చైర్మన్ నర్సింహ, కాంగ్రెస్ నాయకులు రమేష్‌రెడ్డి తదితరులు ఆర్అండ్ బీ డీఈ రాములుకు సూచించారు. శనివారం డీఈ రాములు రోడ్డు పనులను పరిశీలించారు. దాదాపు రూ. 39కోట్లతో నిర్మాణం చేపట్టుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో గతంలో ఉన్న మలుపులను ఏ మాత్రం సరిచేయకుండా అలాగే రోడ్డు వేయడంతో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని గుర్తుచేశారు. అలాగే చెరువు నుంచి అయ్యప్ప ఆలయం వరకు నాలుగులైన్ల రోడ్డు విస్తరణ చేపట్టాలని డీఈకి సూచించారు. ఇందు కోసం అంచనాలను రుపొందించాలన్నారు.

'ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం'



పోలీసుల అదుపులో మున్సిపల్ వర్కర్లు

అమరచింత: ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ యూనియన్ పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న తమను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభాకర్ అన్నారు. తమను క్రమబద్ధీకరిస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, ప్రభుత్వం కొలువుదీరి ఏడాది దాటినా హామీలు అమలు చేయడం లేదని దుయ్యబట్టారు. దీతో శనివారం చలో అసెంబ్లీ ముట్టడికి వెళ్లనున్నన్న తమను పోలీసులు తెల్లవారుజామున అరెస్టు చేయడం ఎంత వరకు సమంజసం అన్నారు. చిన్న, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

కోస్గి రూరల్/కొత్తపల్లి: గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కోర్టు సీనియర్ అడ్వకేట్ లక్ష్మీపతి అన్నారు. శనివారం గుండుమాల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సును చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలకు లోబడి ఉండాలన్నారు. బాల్యవివాహాలు చేయొద్దన్నారు. రైతులు ఉచిత న్యాయ సహాయ సేవల కోసం టోల్‌ఫ్రీ నంబర్ 15100 సేవలను ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రేష్మరెడ్డి, ఏఈఓలు నరేందర్, హర్షవర్ధన్, చంద్రనాయక్, జహంగీర్ పాషా పలువురు రైతులు ఉన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కోర్టు సీనియర్ అడ్వకేట్ లక్ష్మీపతి